# ఎన్నికలకు అంతా సిద్ధం..!

- మల్కాజిగిరి నియోజకవర్గంలో 4,89,043 ఓటర్లు.. 429 పోలింగ్ స్టేషన్‌లు ..
- అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు

మల్కాజిగిరి, నవంబర్ 29: శాసనసభ ఎన్నికలకు గురువారం జరిగే ఓటింగ్‌కు అధికారులు అంతా సిద్ధం చేశారు. మల్కాజిగిరి నియోజకవర్గంలోని ప్రతి పోలింగ్ సెంటర్‌లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గంలో 4,89,043 మంది ఓటర్లు ఉండగా.. ఇందులో పురుషులు 2,46,754 మంది, మహిళలు 2,42,278 మంది, 11 మంది ఇతరులు ఉన్నారు. ఈ ఓటర్లందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఓటు హక్కు ఉన్న వారందరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల అధికారులు కోరుతున్నారు. మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్ల పరిధిలో 429 పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేశారు. పోలింగ్ స్టేషన్‌ల వద్ద ఓటర్లు కూర్చోవడానికి బెంచీలు, నీటి సౌకర్యంతో పాటు విద్యుత్ లైట్లను ఏర్పాటు చేశారు. ఇప్పటికే అన్ని పోలింగ్ స్టేషన్‌లలో జరుగుతున్న ఏర్పాట్లను ఎన్నికల అధికారులతో పాటు పోలీసు లు పరిశీలించారు. దివ్యాంగులకు సౌకర్యంగా ఉండడానికి ర్యాంప్‌లు, వీల్ చైర్లను ఏర్పాటు చేశారు. ఓటర్లు సెల్ ఫోన్‌లను, ప్ర మాదకర వస్తువులు తీసుకురావద్దని అధికారులు కోరుతున్నారు. పోలింగ్ ఏజెంట్లు ఉద యం 6గంటలకు పోలింగ్ స్టేషన్‌లలో ఈవీఎంలను పరిశీలించడానికి అందుబాటులో ఉండాలని అధికారులు కోరారు. ఉదయం 7నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ ఉంటుందని, సాయంత్రం 5గంట లలోపు పోలింగ్ స్టేషన్‌లకు వచ్చినవారికి చివరి ఓటరు వరకు ఓటు వేయడానికి అవకాశం కల్పిస్తామని అన్నారు. సాంకేతిక లోపాలతో ఈవీఎంలు పనిచేయకపోతే వెంటనే వాటిస్థానంలో మరో ఈవీఎంను ఏర్పాటు చేయనున్నారు. ప్రలోభాలకు లొంగవద్దని, నిర్భయంగా ఓటు వేయాలని, ఓటర్లను భయపెట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకంటామని పోలీసులు భరోసా ఇస్తున్నారు.

## నేడే పోలింగ్.. ఈవీఎంల తరలింపు..



భవన్స్ కళాశాలలోని డీఆర్‌సీ నుంచి ఈవీఎంలను తీసుకువెళుతున్న ఎన్నికల సిబ్బంది

నేరేడ్‌మెట్, నవంబర్ 29: మల్కాజిగిరి నియోజక వర్గంలోని పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను అధికారులు తరలించారు. బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నేరేడ్‌మెట్‌లోని భవన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన డీఆర్‌సీలో పీఓ,ఏపీఓలు, తదితర ఎన్నికల సిబ్బందికి పోలింగ్ ప్రక్రియపై ఎన్నికల అధికారులు అవగాహన కల్పించారు. అనంతరం సాయంత్రం కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు ఆయా రూట్‌లలో గట్టి పోలీసు బందోబస్తు మధ్య ఎన్నికల సిబ్బంది ఈవీఎంలతో ప్రత్యేక బస్సుల్లో తరలి వెళ్లారు. అనంతరం ఆయా పోలింగ్ కేంద్రా ల్లో సిబ్బంది మాక్ పోలింగ్ ప్రక్రియను పూర్తి చేశారు. గురువారం పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామని మల్కాజిగిరి ఎన్నికల అధికారి రవికిరణ్ తెలిపారు. దివ్యాంగులు, అంధులు, సీనియర్ సిటిజన్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామని చెప్పారు.

## కాలనీ అభివృద్ధికి సహకరించాలి..



పంచశీల ఎన్‌క్లేవ్ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు

మల్కాజిగిరి, నవంబర్ 29: పంచశీల ఎన్‌క్లేవ్ కాలనీ అభివృద్ధి కోసం అందరు సహకరించాలని నూతన అధ్యక్షుడు రాజేశ్ అన్నారు. బుధవారం అల్వాల్ సర్కిల్ పంచశీల ఎన్‌క్లేవ్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాజేష్, ఉపాధ్యక్షుడిగా భరత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎం.రవి, కోశాధికారిగా నరేశ్ మిట్టల్, సంయుక్త కార్యదర్శిగా భస్వరాజ్, సలహాదారుడుగా విజయ వర్ధన్‌రెడ్డి, సభ్యులుగా శ్రీనివాస్, చంద్రం, మాధవరెడ్డి, సందీప్‌రావు, శ్రీకాంత్‌రాజు, మధుసూదన్, కిరణ్‌కుమార్, సత్యేంద్రరఘువంశీ, రాజేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, జితేంద్ర చౌదరి, దినేష్‌గుప్తాలు ఎన్నికైనారు.

## దీక్షా దివస్‌తోనే..
# తెలంగాణ కల సాకారం
### కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్

మారేడ్‌పల్లి, నవంబర్ 29: తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాటం చేసి తెలంగాణ నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చడంలో కేసీఆర్ తెగువ యావత్ మానవ జాతికే స్ఫూర్తిదాయకమని బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్ అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలంటూ కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన 'నవంబర్ 29' దీక్షా దివస్ వేడుకలు కార్ఖానాలోని ఆర్‌కేఎస్ మదర్ థెరిస్సా ఫౌండేషన్ (వృద్ధాశ్రమం) లో కేక్ కట్ చేశారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంచిపెట్టారు. కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్ మాట్లాడుతూ....కేసీఆర్ ప్రాణాలను పణంగా పెట్టి చేసిన నిరాహార దీక్ష ఫలితంగా తెలంగాణ ప్రజల కల సాకారమైందన్నారు. తెలంగాణ వచ్చుడో...కేసీఆర్ చచ్చుడో అని ఆయోధుడు చేసిన పోరాటం, త్యాగం ఫలితంగా ప్రత్యేక రాష్ట్రంతో ప్రజలకు ఆత్మగౌరవం దక్కిందన్నారు. అటువంటి కారుణజన్ముడు కలకాలం ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, మూడవ సారి సీఎం కేసీఆర్ కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు రామకృష్ణ, బీఆర్‌ఎస్ నాయకులు సత్యనారాయణ గౌడ్, నిత్య, నాగేష్ యాదవ్, ప్రభు, నవీన్, మోసిన్, బాబాయ్యయాదవ్, బొట్టు శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



దీక్షా దివాస్ సందర్భంగా కార్ఖానాలోని ఆర్కేఎస్ మదర్ థెరిస్సా ఫౌండేషన్‌లో పండ్లు పంపిణీ చేస్తున్న నాగేష్

## పోలింగ్‌బూత్‌లను సందర్శించిన రాచకొండ సీపీ



రామంతాపూర్ ఇందిరానగర్‌లో సెంట్రల్ బలగాలకు సూచనలిస్తున్న రాచకొండ సీపీ చౌహాన్

రామంతాపూర్, నవంబర్ 29 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ రామంతాపూర్ పబ్లిక్ స్కూల్ , ఇందిరానగర్ ప్రభుత్వ స్కూళ్లను ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ ఉండే పోలీస్ సిబ్బందికి , సెంట్రల్ బలగాలకు పలు సూచన లు చేశారు. పోలింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏచిన్న సమస్య రాకుండా చూసుకోవాలన్నారు. పోలింగ్ మొదలైయ్యాక క్యూలైన్లలో ఎలాంటి తొక్కిసలాట జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓటు వేయడానికి ముందు ..ఓటు వేసిన తర్వాతల ప్రజలు గుంపులుగా ఉండకుండా చూసుకోవాలన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోండి



ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌కుమార్ కోరారు. నేడు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే పోలింగ్ ప్రక్రియలో ఓటర్లలందరూ భాగస్తులు కావాలన్నారు. ఓటు హక్కు అధికారాన్ని, బాధ్యతను కలుగజేస్తుందని, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకుని ఓటరుగా గర్వించాలని కోరారు. పోలింగ్ డే ను సెలవు దినంగా భావించకుండా.. ప్రతి ఒక్కరు పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 29

మహారాజశ్రీ అదనపు ఫ్యామిలీ జడ్జీ వారి కోర్ట్
::విశాఖపట్నం
O.P. 805/2021
బిట్వీన్
వంక సుజాత మరియి ఇతరులు ...పెటిషర్లు
మరియు
వంక హరిబాబు ...రెస్పాండెంట్లు
నోటీసు
ప్రతివాది: వంక హరిబాబు, S/o వంక పెద్ద సుబ్బా బాబు, టెలికాం కాలనీ, Dr. No. 38-29-60/2, సైనిక్ పూరి, సికింద్రాబాద్
పైన పేర్కొన్న దావలో వాదులు ప్రతివాది పై తమ గతం లో కోర్ట్ వారు జారీ చేసిన మైంటెనెన్సు ను పెంచమని కోరుచుపై పెటిషన్ దాఖలు చేసి ఉన్నారు అందలి ప్రతివాదులైన మీరు కోర్ట్ నోటీసు పైన చెప్పబడిన చిరునామాలో మీరు తీసుకోనందున ఈ పత్రికా ముఖంగా మీరు కోర్ట్ వారి ద్వారా మీకు నోటీసు ఇవ్వడమైనది.
కావున ఇందలి ప్రతివాదులైన మీరు పైన చెప్పబడిన కోర్ట్ లో తేథి 20-12-2023 న గం 10-30 లకు హాజరై సదరు వాది దాఖలు చేసుకొన్నా పెటిషన్కు మీ యొక్క ఆక్షేపణలు వున్నా యెడల లిఖిత పూర్వకంగ తెలియ పరచుకొనవలెను, అట్లు కానీ పక్షంలో పైన పేర్కొన్న వ్యాజ్యం మీ పోరోక్షమందు తీర్మానించ బడునని ఇందు మూలం గ తెలియ పర్చడమైనది.
(కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు)
సం/- P. SREENIVAS, Advocate
B-6 Pavan Encalve, Dabagardens
Visakhapatnam, Cell 9849400036

## పల్లెబాటన..ఓటర్లు



నేడు జరుగబోయే అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో పట్నంలో నివసించే పల్లె ప్రజలు పల్లెబాట పట్టారు. తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి కుటుంబ సభ్యులతో కలిసి ఊర్లకు బయలు దేరారు. బుధవారం జూబ్లీ బస్‌స్టేషన్ జనాలతో కిక్కిరిసిపోయింది. *– మారేడ్‌పల్లి, నవంబర్ 29*



చర్లపల్లి డివిజన్, చక్రీపురం మారుతీనగర్‌లోని అభ యాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం అయ్యప్ప స్వాములు నిర్వహించిన పడిపూజలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, బీఆర్‌ఎస్ నేత నేమూరి మహేశ్‌గౌడ్, స్వాములు

*– చర్లపల్లి, నవంబర్ 29*